18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 పేజీలు : 9

# నేడు పోలేపల్లికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఎల్లమ్మ తల్లి సిడి కార్యక్రమంలో పాల్గొనున్న సీఎం రేవంత్ రెడ్డి - ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు


సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్,తదితరులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): నేడు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి వికా రాబాద్ జిల్లా దుద్యాల మం డలం పోలెపల్లికి రాను న్నారు. గురువారం నుంచి ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు ప్రారం భమయ్యాయి. మిగతా 3లో

టిఫిన్ బోండా ఉడకలేదన్నందుకు..

# చితకబాదిన ప్రిన్సిపాల్

## కొందుర్గు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఘటన


విద్యార్థి సందీప్‌ను చితకబాదిన ప్రిన్సిపల్ కుర్షిద్


బుదవారం గురుకుల పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే (ఫైల్‌ఫోటో)

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 20) : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను సైతం పెంచి అందిస్తుంటే అక్కడక్కడ కొందరు నిర్లక్ష్యం విద్యార్థులకు అందించే టిఫిన్ బోజనం విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఓ విద్యార్థి టిఫిన్ బోండా ఉడకలేదని అన్న పాపానికి ఆ పాఠశాల ప్రిన్సిపల్ కుర్షిద్ సహనం కోల్పోయి విద్యార్థిని చితకబాదిన ఘటన కొందుర్గు పాఠశాలలో గురువారం చోటు చేసుకుంది. మిగతా 2లో

యువకులకు విద్యార్థులకు విద్యతో పాటుగా

# ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనది

- ప్రతిభ కలిగిన క్రీడాకారులను నేను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తా
- వికారాబాద్‌లో ఇండోర్ అవుట్‌డోర్ స్టేడియాల ఏర్పాటుకు కృషి చేస్తా
- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- వికారాబాద్‌లో 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల బాలికల కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం


మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్.


క్రీడాకారులతో స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): యువకులకు, విద్యార్థులకు విద్యతో పాటుగా ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు.తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణం సాకేత్ నగర్ లోని గౌలికర్ నర్సింగ్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా బాల, బాలికల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి ఒక్కరు మంచి ఆరోగ్యం కోసం రోజులో కొంత సమయాన్ని క్రీడలు, వ్యాయామం కోసం కేటాయించాలన్నారు.క్రీడలతో శారీరకంగా, మానసికంగా శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని ఆయన తెలిపారు.కలిసి ఆడడం వలన క్రీడాకారులలో నాయకత్వ లక్షణాలు వస్తాయన్నారు.కబడ్డీ మన దేశ జాతీయ క్రీడ, పూర్వకాలం నుండి ఇది గ్రామీణ క్రీడని, కబడ్డీ ఆటకు, ఆటగాళ్లకు ఎప్పుడూ ఆదరణ లభిస్తుందన్నారు. మిగతా 3లో

# ఆత్మూర్‌లో తాగునీటి కటకట

- వారం రోజుల నుండి గ్రామానికి నీటి సరఫరా బంద్
- నీటి కోసం అల్లాడుతున్న గ్రామ ప్రజలు
- పైప్ లైన్ పగిలి వృధాగా పోతున్న తాగునీరు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- జాడలేని ప్రత్యేక అధికారి



పెద్దేముల్ మండల ఆత్మూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీరు బంద్ కావడంతో డైరక్ట్ మోటార్ వద్ద నీటి కోసం బారులు తీరిన జనం.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): వేసవి కాలం వచ్చిందంటే మండలంలో పలు గ్రామాలు నీటి కోసం అల్లాడుతుంటాయి. కాని మండల అధికారులకు పలు మార్లు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి.ప్రతి ఇంటికి తాగు నీరు అందిచాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వార కోట్ల రుపాయల నిధులు ఖర్చుపెడుతుంది. మిగతా 3లో

రాజేంద్రనగర్ నియోజకవర్గం

# అభివృద్ధికి అన్ని విధాలా కృషి

- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : రాజేంద్రనగర్ నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే తన ప్రధాన కర్తవ్యమని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్‌గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రూ.423 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టారు. మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రజాపాలనను విమర్శించే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

- పదేండ్ల అధికారంలో ప్రజాసంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్ మాజీ మంత్రులు ప్రజావిశ్వాసం కోల్పోయి నేడు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారు
- పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులకిచ్చిన హామిలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చి తీరుతుంది : కాంగ్రెస్ సీనియర్‌నేత జవహర్‌లాల్ నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20):అధికారంలోకి వచ్చిన 13నెలల పాలనలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను తూచాతప్పక అమలుచేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్నట్లు కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన కాంగ్రెస్ సీనియర్‌నేత జవహర్‌లాల్ నాయక్ అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ నియంత పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొగా నేడు ప్రజావిశాస్వం కోల్పోయిన బిఆర్ఎస్ నేతలు ఉనికి కాపాడుకోవడానికి సబ్బండవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లజూస్తున్నట్లు మండిపడ్డారు. ఈమేరకు గురువారం జవహర్‌లాల్ నాయక్ మాట్లాడుతూ ఏకక్ష విధానాలతో పేద, మధ్యతరగతివర్గాలు మొదలు, ఆర్టీసి, విద్యుత్‌శాఖ, ప్రభుత్వసంస్థల ఉద్యోగుల వరకు అన్నివర్గాలను ఇబ్బందులకు గురిచేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కదా అన్నారు. పదేండ్ల పాలనలో ప్రజలకిచ్చిన హామిలను విస్మరించిన బిఆర్ఎస్‌కు నేడు ఇచ్చిన హామిలను అనేక కష్టనష్టాలకు ఓర్చి అమలుచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బిఆర్ఎస్‌కు గాని, ఆ పార్టీ మాజీ మంత్రులకు ఏ మాత్రం లేదన్నారు. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఇదే ప్రాంతనేత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల ప్రత్యేక కృషితో ఈ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుంటే జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌పై విమర్శలకు పూనుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. బిఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష హోదాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించి తెలంగాణ సమగ్రాభివృద్ధికి కృషిచేయాలని జవహర్‌లాల్ నాయక్ కోరారు.

## అందరు భక్తి మార్గంలో నడుచుకోవాలి

### గురుస్వామి కమ్మరి భూపాలచారి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 20) : అందరు భక్తి మార్గంలో నడుచుకోవాలని గురుస్వామి కమ్మరి భూపాలచారి అన్నారు. గురువారం కొందుర్గు మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లి గ్రామంలో శివ స్వాముల ఆద్వర్యంలో ద్వాదశ జ్యోతిర్లింగ మహపడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి కమ్మరిభూపాలచారీ మాట్లాడుతూ... శివస్వాముల పవిత్రమై మనస్సుతో శివున్ని స్మరిస్తూ ఉపవాస ధీక్షలతో భక్తి మార్గంలో నడవాలని సూచించారు. ప్రతి ఒక్కరు భగవంతున్ని ధ్యానిస్తూ ఆరాధించాలని పేర్కోన్నారు. ప్రజలందరు ఐకమత్యంతో మెలగాలని, అప్పుడే మోక్షం లభిస్తుందని అన్నారు. భావ బందాలను బాపే భక్త వత్సలుడు భోళా శంకరుడు అని అన్నారు. బందాలు శాశ్వాతం కావని ప్రతి ఒక్కరు పరమేశ్వరుని ఆరాధించాలని సూచించారు. ఈ పూజ కార్యక్రమంలో యాదయ్య, నర్సింహులు, రాజు, సాయిలు, వివిధ గ్రామాల శివస్వాములు పాల్గోన్నారు.

## కళాశాల భవనానికి రు.25 లక్షల విరాళం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : షాద్‌నగర్ పట్టణంలో నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి దాతలుపెద్ద ఎత్తున సహకరిస్తున్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆలోచనతో మొదలైన ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఎమ్మెల్యే పిలుపు మేరకు జూనియర్ కళాశాల నిర్మాణానికి తమ వంతుగా సహయ సహకారాలు అందించేందుకు వెంకటేశ్వర హాచరీస్ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఇందులో బాగంగానే గురువారం వెంకటేశ్వర హాచరీస్ జనరల్ మేనేజర్ కేజి ఆనంద్, ఫైనాన్సియల్ మేనేజర్ శ్రీనివాస రావులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ని కలసి ప్రభుత్వ కళాశాల నిర్మాణం కోసం రు.25 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ అందుకు సంబందించిన చెక్‌ను ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మంచి కార్యక్రమాలు ఎక్కడ చేపట్టినా వెంకటేశ్వర హాచరీస్ నిరంతరం బాగస్వామ్యమవుతూనే ఉందని, భవిష్యత్ తరాల బాగు చేసే ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న వారు చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, అల్వాల్ రెడ్డి, రవికుమార్, లింగారెడ్డిగూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

★ మండల విద్యాధి కారి నర్సింహ ★ శ్రీనికేతన్ హై స్కూల్లో సైన్స్ ఫెయిర్






కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): విద్యార్థుల్లోసృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఫేర్ లు ఎంతోదోహదం చేస్తాయని మండల విద్యాధికారి హెచ్.నర్సింహపేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీనికేతన్‌హైస్కూల్లో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శననుసందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ...విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడ వల్ల విద్యార్థులుప్రశ్నించే తత్వం, కొత్త విషయాలు నేర్చుకోవాలనేకుతూహలం పెరుగుతుందన్నారు. విద్యార్థులను కొత్తఆవిష్కరణలు చేసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలనిఆయన సూచించారు. విద్యార్థులు ప్రతిభను గుర్తించి ప్రశంసిస్తూ,ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శనలు వీక్షకులకుఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మట్టా శారద,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసి సేన నూతన కమిటీ ఎన్నిక



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): బీసి సేన షాద్‌నగర్ అసెంబ్లీ నూతన అధ్యక్షునిగా పట్టణానికి చెందిన చంద్రశేఖరప్పను నియమించారు. గురువారం పట్టణంలోని దేవిగ్రాండ్ హోటల్‌లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పసుపుల ప్రశాంత్ ఆద్వర్యంలో నిర్వహించిన బీసి సేన నూతన కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసి సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ హాజరయ్యారు. అందరి ఆమోదం మేరకు నియోజకవర్గ బీసి సేన అధ్యక్షుడిగా చంద్రశేఖర్ అప్పను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సమాజ అభివృద్ధి కోసం ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలు, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. బీసిలంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే అన్నిరంగాల్లో అభివృద్ధి సాదించుకోవడం సాధ్యమవుతుందన్నారు. బీసి యువత అన్నిరంగాల్లో రాణించేందుకు బీసి సేన నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో బీసి సేన నేతలతో పాటుగా పట్టణ ప్రముఖులు అందెబాబయ్య, చందులాల్, సత్యం, లక్ష్మణ్, రాజు, శంకరయ్య, జగదీశ్ గౌడ్, మల్లేష్ గౌడ్, శివకుమార్, రవి, రాఘువేంద్ర, రమేశ్ వరప్రసాద్, చందు, హరీష్, నరేశ్, సాయికుమార్, కాట్న రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

### టిఫిన్ బోండా ఉడకలేదన్నందుకు..

# చితకబాదిన ప్రిన్సిపాల్

**మొదటిపేజీ తరువాయి...** బాదిత విద్యార్థి, తోటి విద్యార్థుల కథనం ప్రకారం కొందుర్గు మండల కేంద్రం శివారులో ఉన్న సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం టిఫిన్ సమయంలో ఓ విద్యార్థి బోండా ఉడకలేదని వంటవారిని అడిగాడు. అక్కడే ఉన్న ప్రిన్సిపల్ కోపోద్రిక్తుడై విద్యార్థిని పట్టుకుని చేతిలో ఉన్న కర్రతో చితకబాదాడు. దీంతో విద్యార్థికి గాయాలు అయ్యాయి. విద్యార్థి సందీప్ వీపులో బలంగా కొట్టడంతో వెన్నుపూస వద్ద రక్తం పేరిన గాయం అయ్యింది. ఈ ప్రిన్సిపల్ గతంలో సైతం సహనం కోల్పోయి పలు సందర్భాల్లో విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించిన ఘటనలు ఉన్నాయి. ఇటీవల పాఠశాలకు విద్యార్థులు సెలవులకు వెళ్ళి పాఠశాలకు ఆలస్యంగా వస్తే అదనపు వసూళ్లు చేసిన ఘటన సైతం ఉంది విద్యార్థి సంఘాల నాయకులు విలేకర్లు హస్టళ్ళు సందర్శించి వివరాలు సేకరించిన సమయంలో సైతం ప్రిన్సిపల్ కుర్షిద్ తనదైన శైలిలో సహనం కోల్పోయినట్లే ప్రవర్తించిన ఘటన ఉంది. ఇలా విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించడం తోటి వారిని అమర్యాదగా మాట్లాడడం అనే సంఘటన నెలకొంది. పాఠశాల ప్రిన్సిపల్ కుర్షిద్‌పై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే పర్యటించిన మరుసటి రోజే

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుదవారం గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న సిబ్బందికి విద్యార్థులకు నాణ్యమైన విధ్యను భోదించడం అంధించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల పట్ల అన్ని రకాలుగా చర్యలు చేపడుతుందని ఎక్కడ నిర్లక్ష్యం వహించవద్దని సూచించిన సందర్భం ఉంది. అయినప్పటికి ఇక్కడ పాఠశాల ప్రిన్సిపల్ తన దురుపు ప్రవర్తన ప్రవర్తించడాన్ని పలువురు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఆయనపై చర్యలు తీసకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

### రాజేంద్రనగర్ నియోజకవర్గం

## అభివృద్ధికి అన్ని విధాలా కృషి

**మొదటిపేజీ తరువాయి...** అందులో భాగంగా 14 వ డివిజన్ లోని స్నేతహిల్స్‌లో రూ.50 లక్షలతో నూతన యూజీడీ నిర్మాణానికి శంకుస్థాపన, 6 వ డివిజన్‌లోని పీ అండ్ టీ కాలనీలో సీ– బ్లాక్ రూ.80 లక్షలతో నూతన యూజీడీ పనులు, 17 వ డివిజన్ ప్రశాంత్ నగర్ కాలనీలో రూ.108 లక్షలతో నూతన సెంట్రల్ మీడియన్, బీటీ రోడ్డు నిర్మాణం, 11 వ డివిజన్ దర్గా ఖలీజ్ ఖాన్‌లో రూ.150 లక్షలతో నిర్మించిన వైకుంఠ ధామం ప్రారంభం, బీజేఎంసీ డంప్ యార్డులో రూ.35 లక్షలతో నిర్మించిన నూతన రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ వీ.రాజ్ కుమార్, పీఏసీ చైర్మెన్ రాందాస్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు, ప్రతినిధులు సురేష్‌గౌడ్, పాపయ్య యాదవ్, బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత, నార్సింగి మార్కెట్ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, సాదిక్, నాయకులు హరీష్‌గౌడ్, రాంప్రసాద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మలాకీ రత్నం తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ ఇసుక తయారీకి పాల్పడుతున్న నలుగురి అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామ సమీపంలోని వాగునుండి దొంగ తనంగా మట్టిని తీసి కృత్రిమ ఇసుకతయారీకి పాల్పడుతున్న ముద్విన్ గ్రామానికి చెందిన బొల్లు మహేష్, కట్ట శ్రీశైలం, గుడిగే శేఖర్, సండూరి జంగయ్యలపై ఈనెల 14న కేసు నమోదు చేసి ఒక జెసిబి వాహనం, 5 మోటార్లు , 5 స్టార్టర్ బాక్సులు, 10పైపులు, నాలుగు ఇసుక దిబ్బలు, నాలుగు మట్టిదిబ్బలు సీజ్ చేయడం జరిగిందని కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. అయితే కృత్రి మ ఇసుక తయారికి పాల్పడుతున్న సదరు నలుగురు కేసు నమోదుచేసినప్పటినుండి పరారీలో ఉండగా గురువారం విశ్వసనీయ సమాచారం అందుకున్న కడ్తాల్ పోలీసులు నిందితులను ముద్విన్ గ్రామంలో అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుకరవాణ, కృత్రిమ ఇసుకతయారీకి పాల్పడ్డవారిపై పోలీసుశాఖ ఉక్కుపాదం మోపుతుందని తెలిపారు.

# ఆత్మూర్‌లో తాగునీటి కటకట

- వారం రోజుల నుండి గ్రామానికి నీటి సరఫరా బంద్
- నీటి కోసం అల్లాడుతున్న గ్రామ ప్రజలు
- పైప్ లైన్ పగిలి వృధాగా పోతున్న తాగునీరు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- జాడలేని ప్రత్యేక అధికారి



పైపులైన్ పగిలి వృధా పోతున్న తాగునీరు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): వేసవి కాలం వచ్చిదంటే మండలంలో పలు గ్రామాలు నీటి కోసం అల్లాడుతుంటాయి. కాని మండల అధికారులకు పలు మార్లు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి.ప్రతి ఇంటికి తాగు నీరు అందిచాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వార కోట్ల రుపాయల నిధులు ఖర్చుపెడుతుంది.కాని అధికారుల నిర్లక్ష్యంతో పలు గ్రామాలకు సక్రమంగా నీరు అందడం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి.పెద్దేముల్ మండలంలోని ఆత్మూర్ గ్రామంలో సుమారు ఐదు రోజుల నుండి మిషన్ భగీరథ, వాటర్ సప్లయి తాగునీరు రాక గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామంలో ఉన్న డైరక్ట్ మోటర్‌ల వద్దకు వెళ్లి నీటి కోసం బారులు తీరవలసి వస్తుందని , కరెంటు పోతే వాగులకు వెళ్లి ఉప్పు నీరు తీసుకొొచ్చి కాలం గడుపవలసి వస్తుందని వాపోతున్నారు. వేసవి కాలం ప్రారంభం కాక ముందే ఈ సమస్య ఉంటే మార్చి, ఎప్రిల్ మాసంలో నీటి సమస్యలు వస్తే పరిస్థితి ఏమి టని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సుమారు ఐదు రోజుల నుండి నీటి కోసం అల్లాడుతున్నా, మండల అధికారులకు, గ్రామ పంచాయతి కార్యదర్శికి పలు మార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోక పోవడం ఎంత వరకు సమంజస మంటున్నారు. కనీసం మండల అధికారులు నెలకు ఓ సారి గ్రామాలకు వచ్చిన దాఖలాలు లేవన్న ఆరోపనలు వినబడుతున్నాయి. గ్రామాలల్లో అభివృద్ది పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసే సమయంలో నాయకులు రావడంతో అప్పుడు అధికారులు రావడం తప్ప మిగిత సమయంలో కన్నెత్తి కూడ చుడటం లేదని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.పెద్దేముల్ మండల ఆత్మూర్ గ్రామంలో సుమారు 600 లకు పైగా జనాభా ఉంది. మండలానికి సుమారు పది కిలో మీటర్ల దూరం. వేసవి కాలం వచ్చిదంటే ఉన్న బోరులు, డైరక్ట్ మోటర్‌లల్లో కూడ నీరు తగ్గి పోతుంది.చేతి పంపులు ఉన్నా అవి సక్రమంగా పనిచేయడం లేదు.మిషన్ భగీరథ , గ్రామానికి వేసిన పైప్‌లైన్ తాగు నీరు ఎప్పుడు వస్తుందో...ఎప్పుడు బంద్ అవుతుందో దేవుడికే ఎరుక.ప్రతి ఏటా గ్రామ ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న మండల అధికారులు , పాలకులు ముందు జాగ్రతగా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఆత్మూర్ గ్రామంలో నీటి సమస్య రాకుండా చుడాలని గ్రామ ప్రజలు ఉన్నతాధికారులకు కోరుతున్నారు.గతంలో మండలంలోని ఎర్రగోడుతండా, తట్టెపల్లి,అడ్కిచెర్ల, ఇందూరు, బండపల్లితో పాటు పలు గ్రామాలల్లో వేసవి కాలం వచ్చిదంటే నీటి సమస్యతో గ్రామాలు అల్లాడేది. మిషన్ భగీరథ పుణ్యంతో నీటి సమస్య తీరింది.కాని మళ్లీ గ్రామాలల్లో పైపులైన్ పగలటంతో మళ్లీ నీటి సమస్య మెదటికి వస్తుందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.ఇప్పటి కైన సంబందిత అధికారులు స్పందించి నీటి సమస్య రాకుండా చుడాలని కోరుతున్నారు.



రెండు బిందెలతో పడుతున్న నీటి కష్టాలు.



నీటి కోసం వేచి చుస్తున్న దృశ్యం

### ★ ప్రతి ఏటా ఇదే సమస్య : భీమ రాయుడు మాజీ వార్డు సభ్యుడు – ఆత్మూర్



పెద్దేముల్ మండల ఆత్మూర్ గ్రామంలో ప్రతి ఏటా నీటి సమస్య తీరడం లేదు. మార్చి , ఎప్రిల్ మాసం వస్తుందటే భయమేస్తుంది. మిషన్ భగీరథ ఉన్నా అది ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు బంద్ అవుతుందో తెలియడం లేదు. ఎండలు ముదరడంతో గ్రామం పక్కన వాగు కూడ నీరు తగ్గుతుంది.ప్రతి ఏటా అధికారులకు తాగునీటి కోసం విన్న వించిన సమస్యలు తీరడం లేదు. మళ్లీ సమస్యలు రాకుండా నీటి సమస్య తీర్చాలి.

### ★ నీటి సమస్యను పరిష్కరించాలిః లక్ష్మీ – ఆత్మూర్



ఆత్మూర్ గ్రామంలో నీటి సమస్య రాకుండా అధికారులు స్పందించి వెంటనే సమస్యను తీర్చాలి. ఉదయం, సాయంత్రం బోరుల వద్ద నీటి కోసం బారులు తీర వలసి వస్తుంది.కరెంటు లేని సమయంలో నీరు దొరకడం లేదు. కనీసం చేతి పంపులు కూడ పనిచేయడం లేదు. అధికారులు వెంటనే స్పందించి ఆత్మూర్ గ్రామంలో నీటి సమస్య రాకుండా చుడాలి .

### ★ ట్యాంకు ద్వార నీరు సరఫరా చేయాలిఃబ్రమ్మం – రైతు ఆత్మూర్



మిషన్ భగీరథ నీరు సరఫరా నిలచిన సమయంలో పంచాయతి అధికారులు గ్రామ పంచాయతి ట్యాంకు ద్వార నీటి సరఫరా చేయాలి.లేదా నీటి కోసం నానా ఇబ్బందులు పడవలసి వస్తుంది.సుమారు ఐదు రోజుల నుండి మిషన్ భగీరథ, వాటర్ సప్లయి నీరు రాక ప్రతి నిత్యం ఇబ్బందులు పడుతున్నాం.మండల అధికారులకు చెప్పిన లాభం లేదు.వేసవి కాలంలో అధికారులు నీటి సమస్యను తీర్చకపోతే గ్రామాలను తదిలి పంట పోలాలకు వెళ్ల వలసి వస్తుంది.

---

యువకులలకు విద్యార్థులకు విద్యాతో పాటుగా

## ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనది

మొదటిపేజీ తరువాయి...

కబడ్డీ ఆటతో శరీరానికి మంచి వ్యాయామం అవుతుందని,కబడ్డీ క్రీడాకారులు ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు.ప్రతిభ కలిగిన క్రీడాకారులను నేను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తానని ఆయన పేర్కోన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణాలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యునివర్సిటీని ఏర్పాటు చేశారని తెలిపారు.మీరు జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, దేశ స్థాయితో పాటుగా అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించి వికారాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. విజయం సాదించడానికి ప్రతి క్రీడాకారుడు పోరాడాలని, కానీ ఆటలో గెలుపు ఓటములు సహజమని, రెండింటిని సమానంగా తీసుకోవాలన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఇండోర్, ఔట్ డోర్ స్టేడియాల నిర్మాణానికి అయిదు ఎకరాలు కేటాయింపు జరిగిందని, నిర్మాణానికి అవసరమైన ఏడు కోట్ల రూపాయలను ప్రభుత్వం తరుపున మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వం పదేళ్ళలో క్రీడలను ప్రోత్సాహించక నిర్వీర్యం చేశారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వచ్చాక క్రీడలకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని ఆయన తెలిపారు.ఈ మద్య కాలంలో సీఎం కప్ పేరుతో ప్రతి గ్రామంలో, పట్టణంలో క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించారని గుర్తు చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఎన్.కిషన్ నాయక్,జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి,వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మైపాల్ రెడ్డి,నాయకులు సత్యం సేట్,నరోత్తం రెడ్డి,పరశురాం నాయక్,వెంకట్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, కోచ్ లు, యువతి, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు చెరువులో మునిగి మృతి



కీసర, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20):కీసర పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువకుడు చెరువులో మునిగి మృతి చెందిన సంఘటన తీవ్ర కలకలం లేపింది.వివరాల్లోకి వెళితే కీసర పోలీసులు తెలిపిన ప్రకారం...ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నానికి చెందిన సూర్యదేవ్ ఓబ్బిలినేని (26) తన పుట్టినరోజు సందర్భంగా చిన్ననాటి స్నేహితులను కలవడానికి హైదరాబాద్ వచ్చాడు. ఫిబ్రవరి 19న రాత్రి గచ్చిబౌలిలో బర్త్‌డే వేడుకలు జరుపుకున్న తర్వాత, తెల్లవారుజామున 1:00 నుంచి 2:00 గంటల మధ్య తన స్నేహితులు దినేష్, కాలేషా, లోహిత్, తేజలతో కలిసి కీసర మండలంలోని యాదగిరిపల్లి (అండర్ ద మూన్ స్పాట్) గండి చెరువు వద్దకు చేరుకున్నాడు. అలసట కారణంగా కొంతసేపు అక్కడే గడిపిన యువకులు, ఉదయం 4:00 నుంచి 4:30 గంటల మధ్య చెరువులోకి దిగారు. అయితే, ప్రమాదవశాత్తుగా సూర్యదేవ్ నీటిలో మునిగి మృతిచెందాడు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలో ముంచేసింది. మరింత సమాచారం కోసం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## నేడు పోలేపల్లికి రానున్న సీఎం రేవంత్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** పోలేపల్లి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజైనా నేడు నిర్వహించే సిడి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు.నేడు మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి పోలేపల్లి ఎల్లమ్మ తల్లి ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు.సీఎం హోదాలో రేవంత్ రెడ్డి ఎల్లమ్మ దేవాలయానికి మొదటి సారిగా రానున్న నేపథ్యంలో ఆలయ పూజరులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.గ్రామ శివారులో హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు.సీఎం పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దగ్గరుండి సంబంధిత అధికారులతో కలిసి గురువారం పర్యవేక్షించారు.అదే విధంగా భద్రత ఏర్పాట్లను ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి డీఎస్పీ శ్రీనివాస్,కొడంగల్ సీఐ ఎన్.శ్రీధర్ రెడ్డిలు పకడ్బందీగా చేస్తున్నారు.




కాంగ్రెస్ పార్టీ సేవ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సేవ దళ్ మేడ్చల్ అధ్యక్షుడు మొహ్మద్ షఫీయూఫిన్, కీసర మండల్ కాంగ్రెస్ సేవ దళ్ అధ్యక్షుడు జనగాం మహేంద్ర భూపతి, జనరల్ సెక్రటరీ చీర శేఖర్, వైస్ ప్రెసిడెంట్ నల్ల మహేందర్ రెడ్డి పెద్దయెత్తున తరలివెల్లి కేక్ కట్ చేపించి శాలువలతో సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతకై చురుకుగా పనిచేస్తూ రాజకీయాల్లో మరింతగా ఎదగాలని వారు ఆకాంక్షించారు.... కీసర,మేజర్ న్యూస్:

కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నియమితులైన మొరుగు ముత్యాలుని శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు, సత్రం అధ్యక్షులు బెలిదె రమేష్ గుప్త, ఉత్సవ కమిటీ చైర్మన్ రాయిల శ్రావణ్ కుమార్ గుప్త, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్, MRPS బక్కని కుమార్, ఉపాధ్యక్షులు కంచమీది సంతోష్‌లు పాల్గొన్నారు..... కీసర,మేజర్ న్యూస్ :



# గిరిజన తాండలకు మంజూరైన బిటి రోడ్లు వెంటనే పూర్తిచేయాలి

▶▶ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలంలో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులు రూ.7.2కోట్ల నిధులతో బిటిరోడ్లు మంజూరు ▶▶ అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ చేతులమీదుగా 2023 జూలైలో బిటిరోడ్లకు భూమిపూజ చేసినా నేటికి పనులు పూర్తిచేయడంలో ప్రభుత్వం ఉదాసీనత తగదు ▶▶ గిరిజనతాండాలకు బిటిరోడ్లు లేక వర్షాకాలంలో తాండల ప్రజలంతా ఇబ్బందులు పడుతున్నారు ▶▶ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజనతాండలకు మంజూరైన బిటిరోడ్లను పూర్తిచేయించాలి ▶▶ వివరాలు వెల్లడించిన మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): ఉమ్మడి రంగారెడ్డి జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే గిరిజన జనాభా, తాండాలు అధికంగా ఉన్న మాడ్గుల మండలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎస్‌టి ఎస్‌డిఎఫ్ నిధులు 7కోట్ల2లక్షల రూపాయల నిధులతో బిటిరోడ్లు మంజూరు చేసినట్లు మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్ తెలిపారు. మంజూరైన బిటిరోడ్లకు అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ 2023 జూలై 9న సంబంధితశాఖల అధికారులు, తాండాల ప్రజలతో కలిసి భూమిపూజ చేసి యేండ్లు గడుస్తున్నా నేటికి ఒక్క బిటిరోడ్డు కూడ పూర్తికి నోచుకోలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈమేరకు గురువారం మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మారుమూల గిరిజన తాండాలకు మౌళికవసతులు కల్పించాలన్న సంకల్పంతో మాడ్గుల మండలం జర్పులతాండ, కూభ్యతాండ, పల్గుతాండ, నర్సంపల్లి, ఇర్విన్, కలకొండ గ్రామపంచాయతిల పరిధిలోని వివిధ గిరిజన తాండాల రహదారులను బిటిగా మార్చేందుకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. ప్రధానంగా పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండ నుండి పిడబ్లుడి రోడ్డు వరకు బిటిరోడ్డుకు కోటి 62లక్షల రూపాయలతో, అదే విధంగా కూభ్యతాండ నుండి చెట్లగుట్టతాండ వరకు 90లక్షల రూపాయలతో చేపట్టే బిటిరోడ్ల నిర్మాణాలతో పాటు నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని జాల్వంపుతాండ మీదుగా చౌటకుంటతాండ వరకు కోటి 80లక్షల రూపాయలతో బిటిరోడ్డు మంజూరైనట్లు తెలిపారు. అదేవిధంగా జర్పులతాండ గ్రామపంచాయతి పరిధిలోని మక్త తాండ నుండి జర్పులతాండ వరకు 90లక్షల రూపాయలతో, జర్పులతాండ నుండి పిఆర్ రోడ్డు వరకు కోటి 80లక్షల రూపాయలతో బిటిరోడ్లు మంజూరుకాగా ఆర్కపల్లి – మాడ్గుల ప్రధాన రహదారిని అనుసరించి డిఎల్ఐ కాలువ పక్కనుండి పడమటితాండ మీదుగా జాల్వంపుతాండ వరకు, అదే విధంగా ఇర్విన్ నుండి గాంగ్యనగర్ తాండ వరకు, కలకొండ నుండి శెనిగెలగుట్టతాండ, గోప్యతాండలకు ఎస్టీ ఎస్‌డి ఎఫ్ నిధులతో బిటిరోడ్లు మంజూరైనట్లు మాజీ ఎంపిపి వివరించారు. ఆయా తాండాలకు మంజూరైన బిటిరోడ్లకు టెండరింగ్ ప్రక్రియ ముగిసి అక్కడక్కడ కల్వర్టుల నిర్మాణం, జంగిల్ కటింగ్ వంటి పనులు చేపట్టిన రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు ఆ తరువాత అతీగతిలేకుండ ముఖం చాటేస్తున్నట్లు మాజీ ఎంపిపి విమర్శించారు. మండలంలోని గిరిజన తాండాలకు సరైన రోడ్డు వసతి లేక ప్రధానంగా వర్షాకాలంలో తాండాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తక్షణమే స్పందించి మండలంలోని వివిధ తాండాలకు ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన బిటిరోడ్లను త్వరితగతిన పూర్తిచేయించేలా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ కోరారు.

# కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ నాయకుడికి పితృవియోగం

▶▶ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతలు

▶▶ కాంగ్రెస్ నాయకుడు నవీన్‌చారీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా వుంటాం : ఎమ్మెల్యే వీర్లపల్లి





కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి నవీన్‌చారి తండ్రి ఎర్రవెల్లి జంగాచారి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. ఈమేరకు విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం కాంగ్రెస్ మున్సిపాలిటి అధ్యక్షులు జండగూడెం సుదర్శన్‌గౌడ్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి కొత్తూర్‌కు చేరుకొని జంగాచారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు నవీన్‌చారి, ఆయన కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా నవీన్‌చారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని తెలిపారు. జంగాచారికి నివాళులర్పించినవారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు, మాజీ ఎంపిపిలు గోపాల్‌గౌడ్, మధుసూధన్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు రాంరెడ్డి, కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి, , సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, వీరామోని దేవేందర్, మహేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్ళిలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ.42వేల ఆర్థిక సహాయం

★స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను అందజేసిన ట్రస్ట్ అధినేత దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): కడ్తాల్ మండలంలోని పలువురు పేదింటి ఆడబిడ్డల వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 42వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కానుగుల అలివేలు–నాగయ్య దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి గురువారం ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి హాజరై తన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 21వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను అందించారు.అదేవిధంగా గాన్గుమర్లతాండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయి తాండకు చెందిన నేనావత్ రాజు– అనిత దంపతుల కుమార్తె ఝాన్సీ వివాహానికి ఆయన హాజరై 21వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు మేనమామ కట్నం కింద పట్టుచీరను అందించారు. అదేవిధంగా ఝాన్సీ వివాహానికి స్థానిక నాయకులు, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యా నాయక్ 25వేలు, మాజీ ఉప సర్పంచ్ నేనావత్ శారద పాండు 50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించగా, మాజీ వార్డు సభ్యులు నేనావత్ లక్ష్మణ్ 75 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అంతేగాకుండ బిఆర్ఎస్ నాయకులు శ్రీను 10వేలు, మాజీ వార్డుసభ్యులు భీమన్ 4వేలు, శంకర్ నాయక్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, బిఆర్ఎస్ కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు లాయక్ అలీ, మహేష్, దాసు, కిషన్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీశైలం, కృష్ణ, రతన్, సక్రు, వినోద్, రవి, నరేష్, నాగేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డి కృషితో బిటి రోడ్డు ప్రారంభం

★ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కట్రోత్ దేవిలాల్ నాయక్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 20): గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధితో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాంద్రారెడ్డి కృషితో రీ బీటి రోడ్డుకు మోక్షం లభించిందని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కట్రోత్ దేవిలాల్ నాయక్ తెలిపారు.గురువారం కందుకూరు మండంలోని గుమ్మడవెల్లి తండాకు గత ప్రభుత్వంలో సబితారెడ్డి సహ కారంతో 80 లక్షలు రూపాయలు మంజూరు కావడంతో అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేయడం జరిగిందని,గ్రామానికి రీ బీటీ రోడ్డుకు ప్రారంభించడం శుభదాయక మన్నారు. గ్రామ ప్రజల తరుపున ఎమ్మెల్యే సబితారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని దేవిలాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కాసుల భద్రయ్య, మస్క బాబు, మాజీ వార్డు సభ్యులు ఏకుల మల్లేష్, రాజు నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కుంగ్‌ఫులో ప్రతిభ కనబర్చిన విద్యార్థి

## ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 20) : విద్యార్థులు చదువుతో పాటు కుంగ్‌ఫూలో రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపినాత్ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నహిద్ కుంగ్‌ఫులోప్రతిభ కనబర్చినందుకు ఉపద్యాయుల బృందం శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రదానోపాద్యాయులు మాట్లాడుతూ... సమాజంలో ఆయా రంగాలలో మహిళలు ఉన్నత స్థాయిలలో రాణిస్తూ దేశంలో అత్యన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. మహిళలల ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని అన్నారు. కుంగ్‌ఫూతో విద్యార్థులకు మానసిక బౌతిక ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు. రాష్ట్ర స్థాయి కేలో ఇండియా గేమ్స్ విభాగంలో 19 తేదిన అదిలాబాద్ లో నిర్వహించిన కుంగ్‌ఫూ పోటిలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని ఉపాద్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రమేష్ ఉపాద్యాయులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ భూమి కబ్జాలపై లెక్క తేల్చండి

▶▶ పంపిణీ ఎంత ఆక్రమించింది ఎంత ?

▶▶ టీడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ ఝ (ఫిబ్రవరి 20): ఫరూఖ్ నగర్ సర్వే నెంబర్ 171లో ఉన్న ప్రభుత్వ భూమికి సంబందించి పూర్తి వివరాలు బయటకు రావాలని, ప్రభుత్వం లబ్దిదారులకు పంచింది ఎంత ఇంకా ఖాళీగా ఎంత భూమి ఉందనే విష యాలు వెల్లడించాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో 171 సర్వే నెంబరు భూమినుండి జర్నలిస్టులైన శేఖర్ రెడ్డి, పేపర్ ప్రకాశ్, అంజయ్య, సుబాన్ అలీలకు ప్లాట్లను ఇవ్వడంతో పాటుగా గొర్రెల కాపరుల సంఘానికి కొంత స్థలం ఇచ్చారని అన్నారు. ఈ విదంగా స్థలం సొంతం చేసుకున్న కొందరు ప్రభుత్వం ఇచ్చిన దాని కంటే అధికంగా కబ్జా చేశారని, వాటిని గుర్తించాలని అధికారులకు సూచించారు. వెంటనే ఈ విషయమై అదికారులు స్పందించి సర్వే నెంబరు 171లో ఆక్రమణకు గురైన స్థలాలను స్వాదీనం చేసుకుని పేదలకు పంచాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేతో పాటు సిపిఎం నేత రాజు ఉన్నారు.

# గోర్ బంజార ప్రతి ఒక బిడ్డ భక్తి భావాన్ని కలిగి ఉండాలి...

- యాడీ బాపుగాట్ పవిత్ర క్షేత్రంగా విరజిల్లుతుంది
- భక్తులకు తాగునీటి కోసం కొత్త బోరు ఏర్పాటు చేస్తా
- తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ విఠల్ నాయక్




పెద్దేముల్ మండల కందనెల్లితండా యాడీ బాపు గుట్ట పై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న విఠల్‌నాయక్.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20):గోర్ బంజార ప్రతి బిడ్డ భక్తి భావాన్ని కలిగి ఉండాలని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కందనెల్లితండా సమీపంలోని యాడీ బాపు గుట్టపై జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు సురేందర్‌నాయక్, ఆయన సతీమణి రమావత్ శాంతిదే విలు యాడీ బాపుగడ్ దేవస్థాన అధ్యాత్మిక కేంద్రాన్ని రూపకల్పన చేశారు. ప్రస్తుతం అక్కడ సేవాలా మహరాజ్, మరియమ్మ దేవాలయాలను నిర్మించారు.ప్రతి ఏటా యాడీ బాపుగాట్ పై బంజారాల అధ్యాత్మిక వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్‌నాయక్ , జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు సురేందర్‌నాయక్‌లు మాట్లాడుతూ గోర్ బంజార ప్రతి బిడ్డ భక్తి భావాన్ని కలిగి ఉండాలని ,గోమాతను ప్రేమిస్తూ పూజించాలని సూచించారు.యాడీ బాపుగాట్ పై త్వరలో భక్తులకు తాగునీటి వసతి కోసం కొత్త బోరు వెయిస్తానని విఠల్‌నాయక్ హామి ఇచ్చారు.యాడీ బాపుగాడ్ సెవాగాడ్ మాదిరిగ ఓ పెద్ద పుణ్యక్షేత్రంగా వెలుస్తుందన్నారు. సురేందర్‌నాయక్ మాట్లాడుతూ సుమారు రూ. 2 కోట్ల రుపాయల అంచనాలతో శివాలయం, జగదాంబ మాత దేవాలయం , ఎల్లమ్మ తల్లి మందిరాలతో పాటు భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తాను రూ.40లక్షలు సోంత ఖుర్చు, రూ.కోటి 60 లక్షలు విరాలాలు , భక్తులు దాతల దగ్గర చందాలు సేకరించడం ఇక్కడ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తాను డబ్బు సంపాదన కోసం చేయడం లేదని, దేవుని శక్తి తనకు కలిగించడంతో ఇక్కడ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. యాడీ బాపు గిడ్ పై దైవ శక్తి, తపోశక్తి, సంతుల శక్తి, సాదుల శక్తి ఏర్పాటు చేయడంతో పాటు ఇక్కడ గోప్ప మహిమ గల్ల శక్తి ఇక్కడ ఉందన్నారు. భవిష్యత్తులో భావి తరాలకు ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాగో బంజార సమాజ్ వ్యవస్థాపకులు రమావత్ శాంతిదే వి , గిరిజన జాగో బంజార కన్వీనర్ పాండు నాయక్ ,తాండూరు విద్యుత్ ఏడీ శంకర్‌నాయక్, పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్, మదనంతపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మన్‌నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు దేవిలిబాయి తో పాటు పలు గ్రామాల గిరిజన భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు. అనంతరం భక్తులకు అన్నధాన కార్యక్రమం చేశారు.



భక్తులకు భోజనాలు పెడుతున్న అన్నధాతలు.

# శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో రోజుకు పది వేల మందికి అన్నదానం

- దాత శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సాగుతున్న అన్నదానం
- యాదవ్‌ను సన్మానించిన విశ్వం పంతులు, మరియు, మిత్రులు
- అభినందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్ రెడ్డి
- మరో రెండు రోజుల పాటు అన్నదానం



అన్నదానం చేస్తున్న యాదవ్

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 20)፡ వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, మరియు సాయి పుత్ర హోమ్స్ డెవలపర్స్ అధినేత ఐన శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీశైలం పుణ్యక్షేత్రంలోని బ్రహ్మోత్సవాల్లో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని సాగిస్తున్నారు. ఈ అన్నదానకార్యక్రమం ఈ నెల 19వ తేదీన ప్రారంభించారు మొత్తం నాలుగు రోజుల పాటు అంటే రేపు శనివారం వరకు కొనసాగించనున్నారు. అన్నాదాన కార్యక్రమం రెండవ రోజైన గురువారం నాడు పెద్ద ఎత్తున చేపట్టారు. ప్రతి రోజు సుమారుగా ఎనిమిది వేల నుండి పది వేల మంది శివ భక్తులకు. ఇతరులకు అన్నదానం చేస్తున్నారు. శ్రీశైలం లోని శివ భక్తుల సేవలో ఈ కార్యక్రమం ను సాగిస్తున్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ వస్తు జ్యోతిస్కులు విశ్వం పంతులు బృందం, శ్రీశైలం దేవాలయం అర్చకులు గంగాధర్ పంతులుతో పాటు తాండూరు కు చెందిన శంకర్ స్నేహితుల బృందం, చెంగోల్ గ్రామ యువకులు, శివ స్వాముల, తో డబాటు తో అన్నదానం చేస్తున్నట్టు శంకర్ యాదవ్ పేర్కొన్నారు శంకర్ యాదవ్ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ యాదవ్ చేస్తున్న సేవలను కొనియాడారు గత ఎనిమిది ఏళ్లుగా శ్రీశైలం లొ అన్నదానం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్నదానం కార్యక్రమాన్నిముందు కూడా కోన సాగిస్తా అని శంకర్ యాదవ్ పేర్కొన్నారు. సేవ కార్యక్రమాలు చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని శంకర్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ రాములు యాదవ్, యాదవ్ మిత్రులు సీనియర్ జర్నలిస్ట్ వేణు గోపాల్ రెడ్డి, వినోద్, మనోహర్ యాదవ్, శంకర్ యాదవ్ తండ్రి హనుమయ్య, కుమారుడు అభినవ్ సాయి, మిత్రులు బంటు మల్లప్ప, అరవింద్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ను సన్మానం చేస్తున్న దృశ్యం

# జిల్లాలో ప్రత్యేక అనారోగ్య వ్యాధుల స్క్రీనింగ్ డ్రైవ్ ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20)፡ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి ప్రత్యేక అనారోగ్య వ్యాధుల స్క్రీనింగ్ డ్రైవ్ ను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం ప్రారంభించారు. ఈ డ్రైవ్ ఈనెల ఫిబ్రవరి 20 నుండి వచ్చే నెల మార్చి 31 వరకు జిల్లా వ్యాప్తంగా కొనసాగనుంది.స్క్రీనింగ్ పనితీరును సమీక్షిస్తూ డా. ఉమా గౌరి, సూపర్వైజర్లు, సహాయక నర్సు మిడ్వైఫ్‌లు, ఆశా కార్యకర్తలు స్క్రీనింగ్ శాతం పెంచాలని సూచించారు. అలాగే, పర్యవేక్షణను మరింత సమర్థవంతంగా చేసేందుకు ప్రతి రోజు ప్రామాణిక రూపంలో నివేదికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఈ నివేదిక బస్తీ దవాఖాన, పల్లె దవాఖాన, ఉప కేంద్రాల నుండి సమగ్ర డేటాను సేకరించి సమీకరించాల్సి ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్. సీ. ఉమా గౌరీ స్పష్టం చేశారు. ఈ ప్రత్యేక స్క్రీనింగ్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే లక్ష్యం అని ఆమె తెలిపారు.



# రమాబాయి అంబేడ్కర్ కమిటీ ఎన్నిక

కొడంగల్, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రమాబాయి అంబేడ్కర్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అంబేడ్కర్ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు ఆధ్వర్యంలోగురువారం కమిటీ అధ్యక్షురాలిగా మల్లమ్మ, ఉపాధ్యక్షురాలిగా భారతి, శిరీష, కృ ష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా వెంకటమ్మ, కార్యదర్శిగా యు.అంజమ్మ, డి.అంజమ్మ, కోషాధికారిగా డి.సరస్వతి, యు.అమృతమ్మ, కల్చరల్ కార్యదర్శులుగా శోభ, సావిత్రి, సలహాదారులుగా ఆశమ్మ, నర్సమ్మ, పద్మమ్మ, శాంతమ్మ, అంజిలమ్మ, లక్ష్మీలను ఎన్నుకున్నారు.

# ఘనంగా అంకిత సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదిన శుభాకాంక్షలు...

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ సంస్థ ప్రతినిధులు.

పరిగి,మేజర్ న్యూస్. (ఫిబ్రవరి 20)፡ అంకిత స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ డానియల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ జన్మదిన వేడుకలకు హాజరై కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హైదారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్లు రాకేష్, బ్రహ్మం, ప్రవీణ్, సంస్థ ప్రతినిధులు విద్యాసాగర్, మోబినా, జ్యోతిక, ప్రశాంత్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల భద్రతకు పిపి కిట్లు – కమిషనర్ వీరారెడ్డి



కార్మికులకు పిపి కిట్లు అందించిన కమిషనర్ వీరారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20) : పారిశుధ్య కార్మికులకు భద్రతతో పాటు గౌరవాన్ని అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం నమస్తే కార్యక్రమం చేపట్టిందని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో గురువారం పారిశుధ్య కార్మికులకు నమస్తే కార్యక్రమంలో భాగంగా పిపి కిట్‌లను అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ మున్సిపాలిటీ సాదనలో కార్మికుల కృషి ఎనలేనిదని, ఇలాంటి కార్మికులకు భద్రత కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ కార్యక్రమం ద్వారా అందిస్తున్న పిపి కిట్లు ఎంతో ఉపయోగ పడుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్‌ఫెక్టర్ వాణి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సాయి తేజ, సూపర్వైజర్ నర్సింగ్, మున్సిపల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలి

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 20 (మేజర్‌న్యూస్): పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగే ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారని బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సీఎం రేవంత్‌రెడ్డి పోలెపల్లి ఎల్లమ్మ దర్శనానికి రానుండటంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సీఎం రేవంత్ రెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఎల్లమ్మ దర్శనంతో సీఎం రేవంత్‌రెడ్డి నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు బయలుదేరి వెళ్లనున్నట్లు వారు తెలిపారు.

# గుట్కా లిక్కర్ విక్రయాలపై పోలీసుల పంజా






కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 20) : కొందుర్గు మండల కేంద్రలలో పోలీసులు నిషేధిత గుట్కా, లిక్కర్, బెల్టు షాపులపై బుదవారం దాడులు చేశారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పోలీసుల దాడులలో 10 కేసులు నమోదు చేశారు. ఇందులో 6 లిక్కర్ విక్రయాలు, 4 గుట్కా విక్రయాలపై కేసులు నమోదు చేశారు. అదే విధంగా 10 బైకులను స్వాధీనం చేసుకున్నారు. షాద్‌నగర్ రూరల్ సిఐ నర్సయ్య ఆద్వర్యంలో 5 మంది ఎస్ఐలు, 3గురు ఏఎస్ఐలు, పోలీసుల బృందంతో దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో రూరల్ సిఐ నర్సయ్య మాట్లాడుతూ... నిషేధిత గుట్కా అక్రమ మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందుర్గు మండలంలో అనుమతి లేకుండా ఇసుక మట్టి తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని కిరాణ దుకాణాలలో మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొందుర్గు ఎస్ఐ రవీందర్‌నాయక్, పోలీస్ బృందం పాల్గొన్నారు.

# ఢిల్లీ సీఎంగా రేఖగుప్తా ఎన్నిక పట్ల హర్షం

**–బీజేపీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు –బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్‌గుప్తా**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20): దేశ రాజధాని ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా రేఖగుప్తా ఎన్నిక కావడం పట్ల చేవెళ్ల బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్‌గుప్తా హర్షం వ్యక్తం చేశారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ.... రాజకీయ కుటుంబంలో నుంచి కాకుండా వ్యవసాయ కుటుంబంలో పుట్టిన రేఖగుప్తా ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం వరించడం ఎంతో సంతోషమని, బీజేపీలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందనే దానికి నిదర్శనం రేఖగుప్తా అని అన్నారు. బీజేపీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పుడు గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఘం డీయూఎస్‌యూ అధ్యక్షురాలుగా పని చేసిందన్నారు. మూడుసార్లు కౌన్సిలర్‌గా, దక్షిణ ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్‌గా, 2022లో ఎన్సీడీ మేయర్ అభ్యర్థిగా బీజేపీ నిలబెట్టిందని, బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలుగా, ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం సభ్యురాలుగా, అఖిల భారత విద్యార్థి పరిషత్ సభ్యురాలుగా రేఖగుప్తా రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించిందన్నారు. 2025 ఎన్నికల్లో రేఖగుప్తా 29595 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందిందని తెలిపారు. బీజేపీలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ఢిల్లీ 4వ మహిళా ముఖ్యమంత్రిగా రేఖగుప్తా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# రైతులు ఋణంపై వడ్డీలు చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలి

**పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 20): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తీసుకున్న స్వల్పకాలిక ఋణాలపై వడ్డీలు చెల్లించి 2025 సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్ర శేఖర్ తెలిపారు. గురు వారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... 2024 చెల్లించ వల్సిన స్వల్పకాలిక పంట అప్పులు తీసుకున్న సభ్యులు కిస్తులను ఈ నెల 28 వరకు చెల్లించాలన్నారు. వాయిదా తేది దాటితే చట్టపరంగా చర్యలు తీసుకోబడుతాయని అన్నారు. సకాలంలో చెల్లించిన సభ్యులకు 3 శాతం వడ్డీ రాయితీ తిరిగి చెల్లించబడుతుందని, ఆఖరి తేది తర్వాత చెల్లిస్తే పంట ఋణాలపై 13.75 శాతం వడ్డీ వర్తింస్తుదని ఆయన పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించిన వాయిదాలను మార్చి 15 లోపు చెల్లించవచ్చని, అటు తర్వాత చెల్లిస్తే అపరాధ వడ్డీ విధించబడుతుందని తెలిపారు. వడ్డీ రాయితీ పొందేందుకు అదనపు వడ్డీ భారం మోసుకోకుండా ఉండేందకు రైతులు నిర్ణీత గడువులోపల తమ ఋణాలను చెల్లించాలని చైర్మన్ కోరారు.

★వ్యవసాయ సహాకారం సంఘం 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాలకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం మరో 6 నెలలు పొడిగించినందుకు చైర్మన్ చంద్రశేఖర్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి

**– రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గంలో భాగంగా బొర్ర జ్ఞానే శ్వర్ ముదిరాజ్‌ను నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియమించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో సాయికృష్ణ గార్డెన్‌లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంను నర్సపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల అంజిరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం మండల, గ్రామ, డివిజన్ అధ్యక్షులతో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): కేశంపేట మండల కేంద్రానికి చెందిన గంజాయి జంగమ్మ అకాలమరణం చెందడంతో ఆ కుటుంబానికి దాతలు కొంత మేర అండగా నిలిచారు. జంగమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి రు. 5 వేలు, కేశంపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణ గౌడ్ రు.5 వేలు, తలసాని పవన్‌కుమార్ రెడ్డి రు. 3 వేలను జంగమ్మ కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ దశరథ్, తిమ్మగళ్ల ఆంజనేయులు తదితరులున్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులంతా తరలిరావాలి

**★బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన కాశివిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు**




మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలోని కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో ప్రతియేటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయకమిటి సభ్యులు తెలిపారు. ఈనెల 26న శివపార్వతుల కళ్యాణానికి మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల భక్తులు, పార్టీలు, సంఘాలకు అతీతంగా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తరలివ చ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ మేరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి రూపొందించిన ప్రచార కరపత్రాలు, వాల్‌పోస్టర్లను గురువారం ఆలయ ప్రాంగణంలో ఆలయకమిటి సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయిబాబ శర్మ, ఆలయకమిటి సభ్యులు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శ్రీనివాస్‌గౌడ్, కాస పర్వతాలు కురుమ, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, ఆదిమల్ల గిరి, పిప్పల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో రక్తసిక్తమైన రహదారులు

**రహదారులపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసిన సామాజిక కార్యకర్త నవీన్ ముదిరాజ్**






గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. బస్సు డ్రైవర్ మద్యం మత్తులో పలు వాహనాలను ఢీకొడుతూ వేగంగా బస్సును ముందుకు తీసుకెళ్లాడు. ఈ క్రమంలో రహదారిపై ఉన్న వాహనాలను ఢీకొట్టుకుంటూ డివైడర్‌పై ఉన్న విద్యుత్ స్తంభానికి గుద్దుకుంటూ బస్సును ఆపాడు. ట్రావెల్స్ బస్సు డ్రైవర్ కారణంగా చాలా మంది ద్విచక్ర వాహనదారులు గాయాలపాలయ్యారు. దీంతో పాటు మధ్యాహ్నం కిస్మత్‌పూర్‌లోని రాక్ చర్చ్ రోడ్డులో ఇనుప చువ్వల లోడుతో వెళ్తున్న లారీ అతివేగంగా ద్విచక్ర వాహనదారుని ఢీకొట్టడంతో టైర్ల కిందకు వెళ్లిన ద్విచక్ర వాహనదారుడి రెండు చేతులు నుజ్జు నుజ్జు అయ్యాయి. గాయాలకు గురైన ద్విచక్ర వాహనదారుడిని ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.

# రహదారులపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

**– సామాజిక కార్యకర్త నవీన్ ముదిరాజ్**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాళీ మందిర్ నుంచి హిమాయత్‌సాగర్, రాక్ చర్చ్ వెళ్లే రోడ్డు మార్గంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీడ్ బ్రేకర్లు లేని కారణంగా ప్రతినిత్యం వాహనదారులు అతివేగంతో వాహనాలు నడుపుతున్నారని వాటి కారణంగా ప్రతి రోజు ఏదో ఓ చోట ప్రమాదాలు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

# ఈ నెల 23న గురుకుల ప్రవేశ పరీక్ష

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20): ఈ నెల 23 న విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు కమ్మదనం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత ప్రకటనలో తెలిపారు. కమ్మదనం గురుకుల పాఠశాలలో 5 వతరగతి ప్రవేశానికి విటిజిసెట్ పరీక్షను, అదేవిదంగా 6 నుండి 9 వతరగతి ప్రవే శాలకు బీఎల్‌విసెట్ పరీక్షలు ఉదయం 11 గంటల నుండి ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్‌తో పాటు పరీక్షా కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని కోరారు.

# జిల్లాలో సమగ్ర వసతి పాఠశాలల నిర్మాణానికి భూ పరిశీలన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సమగ్ర వసతి పాఠశాలల నిర్మాణాని కి భూముల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ స్టేట్ ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ కమిషనర్ శశాంకకు భూ స్థలాల వివరాలను గురువారం తెలియజేశారు.

**భూముల పరిశీలన:**
గురువారం కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, కాప్రా మండలాల్లో పాఠశాలల నిర్మాణానికి అనువైన స్థలాలను అధికారులతో కలిసి పరిశీలించారు.

**కూకట్‌పల్లి:** సర్వే నంబర్ 1009లోని హౌజింగ్ బోర్డు స్థలాలను పరిశీలించి, ప్లాన్ ప్రకారం వివరాలను కమిషనర్‌కు అందజేశారు.

**కుత్బుల్లాపూర్:** గాజులరామారం సర్వే నంబర్ 220లోని 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్, కమిషనర్ పరిశీలించారు.

**కాప్రా:** జవహర్ నగర్ సర్వే నంబర్ 12లోని 20 ఎకరాల స్థల వివరాలను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మ్యాప్‌ల ద్వారా తెలియజేశారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీవో శ్యాం ప్రకాష్, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, కూకట్‌పల్లి తహసీల్దారు స్వామి, కాప్రా తహసీల్దారు సుచరిత, కుత్బుల్లాపూర్ తహసీల్దారు తదితర అధికారులు పాల్గొన్నారు.

**తదుపరి చర్యలు:** ప్రతిపాదిత భూములపై మరింత అధ్యయనం చేసి తుది నివేదిక రూపొందించేందుకు అధికారులకు సూచనలు ఇచ్చారు. భవిష్యత్తులో మౌలిక వసతులు, విద్యార్థుల వసతి సౌకర్యాలు, విద్యా ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.



# కేసీఆర్ కమ్యూనిస్టులను విమర్శించడం సిగ్గు చేటు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20)ః ఆదానీ ని తప్పించడానికే మోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సమావేశం అయ్యాడని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా సిపిఐ కౌన్సిల్ సమావేశం గురువారం కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ లోని పొట్లూరి నాగేశ్వర్రావు భవన్ లో, జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ, మోడీ అమెరికా వెళ్లి ట్రంపును కౌగిలించుకోవడం ధృతరాష్ట్ర కౌగిలిగా అభివర్ణించారు. మోడీ కేవలం వ్యాపారస్తుల కోసం వెళుతున్నాడనీ దుయ్యబట్టారు. అమెరికా భారత దేశ పౌరులకి సంకెళ్లు వేసి పంపిస్తుంటే కనీసం ఖండించక పోవడం శోచనీయమన్నారు. ట్రంప్ ని పొగడడం మోడీకే చెల్లిందన్నారు. మోడీ విధానాలు భారతీయులకు అవమానకరంగా మారాయన్నారు. దేశంలో మోడీ మత రాజకీయాల వల్ల ప్రజల మధ్య విద్వేషాలు పెరిగిపోయాయని, అంతేకాకుండా కుటుంబ సభ్యులను కూడా విడదీసి పరిపాలన సాగిస్తున్నాడని నిందించారు. కేవలం తన పదవిని కాపాడుకోవడమే మోడీ లక్ష్యమని, దీనిని కమ్యూనిస్టులు ప్రతిఘటిస్తారన్నారు. అలాగే, రాష్ట్రంలో కేసీఆర్ కమ్యూనిస్టుల గురించి నిన్న చేసిన వాక్యలు సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యం పై చిత్తశుద్ధి లేని కేసీఆర్ తన రాజకీయాల గురించి మాట్లాడుకోవాలి గాని, కమ్యూనిస్టుల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. ముందుగా తనని ఎన్నుకున్న ప్రజల కోసం ప్రతిపక్ష నాయకునిగా అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సూచించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ అవలంబించిన విధానాలనే అవలంబిస్తున్నదని, ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేస్తుందన్నారు. వెంటనే ఆర్టీసీ కార్మికుల యూనియన్లను పునరుద్ధరించి, ఎన్నికల నిర్వహించి, ప్రజాస్వామ్యత వాతావరణాన్ని కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కేసీఆర్ వదిలిన చొక్కాలను తొడుక్కొని అనేక నిర్ణయాలు తీసుకుంటుందని, అటువంటి విధానాలను సమీక్షించుకొని కమ్యూనిస్టులు సూచించిన విధంగా ప్రజా సంక్షేమ చర్యలను చేపట్టాలని సూచించారు. ఒక వేళ ఇదే విధమైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తే కమ్యూనిస్టులు దానికి వ్యతిరేకంగా పోరాడుతారని హెచ్చరించారు.

**సీపీఐ భవిష్యత్ కార్యాచరణ:**
సీపీఐ ఏర్పడి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రంలో అన్ని జిల్లాలలో, మండలాలలో, గ్రామాలలో పార్టీని పునర్నిర్మాణం కోసం మహాసభ నిర్వహిస్తున్నామని, రానున్న రోజుల్లో ఖమ్మంలో ఐదు లక్షల మందితో అతిపెద్ద బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. ఈ ప్రాంతంలో కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట ప్రాంతంలో 3,000 ఎకరాలను ఇళ్ల స్థలాలను పంచిన చరిత్ర సిపిఐ కి ఉన్నదన్నారు. అదే ఒరవడిని కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ జగద్గిరిగుట్ట ప్రాంతంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు కొరకు సిపిఐ చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం 25 ఎకరాలను కేటాయించడం జరిగిందన్నారు. పరికి చెరువు పరిరక్షణ కొరకు చేసిన ఉద్యమం వల్ల హైడ్రా అధికారులు చెరువును పరిరక్షించడానికి చర్యలు మొదలుపెట్టారని, ఇవి సిపిఐ సాధించిన ఫలితాలని, రానున్న రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కొరకు, గురుకుల పాఠశాలల కొరకు ఉద్యమిస్తామన్నారు. గాజులరామారంలో అన్యాక్రాంతమవు తున్న ప్రభుత్వ భూమిని పరిరక్షించడానికి కూడా సిపిఐ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మేడ్చల్ జిల్లాలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని నిలబెట్టి అనేక స్థానాలను గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి.ఎస్. బోస్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు యూసూఫ్, జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు రత్నం, జిల్లా సహాయ కార్యదర్శులు జీ. దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, స్వామి, శంకర్, వెంకట్ రెడ్డి, కల్లూరు ధర్మేంద్ర, జె. లక్ష్మీ, జిల్లా కౌన్సిల్ సభ్యులు సత్య ప్రసాద్, బాలరాజ్, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, జయచంద్ర, లక్ష్మీ నారాయణ, సహదేవ్, నరేంద్ర ప్రసాద్, ప్రమీల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నేడే పార్కింగ్ ఆన్లైన్ టెండర్, రేపే తైబజార్ వేలం

- కీసర గుట్ట బ్రహ్మోత్సవాల తైబజార్, పార్కింగ్ వేలం
- కీసరవాణి వద్ద నిర్వహణ.....
- దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి

కీసర,మేజర్ న్యూస్: కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పురస్కరించుకొని కీసరవాణి వద్ద పార్కింగ్ ఆన్లైన్ టెండర్, తాయి బజార్ వేలం పాట నిర్వహిస్తున్నట్లు దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి తెలిపారు. కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతర 24వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో జాతరలో దుకాణదారుల నుండి తాయిబజార్ ఫీజు వసూలు చేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయము నుండి తై బజార్ వేలము నిర్వహించబడుతుందన్నారు. నేడు 22వ రోజున ఉదయం గం.10.30 ని. లకు కీసర గుట్ట "కీసర వాణి" వద్ద నిర్వహించబడును.




1. తైబజార్ వేలము ధరఖాస్తు రుసుము %-% రూ. 1,000/- ఉంటుందని ఆసక్తి గల వారు ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు "కీసర వాణి" వద్ద మున్సిపల్ సిబ్బందికి ఫీజు చెల్లించి ధరఖాస్తు పొందగలరు .2. వేలములో పాల్గొనే వారు వేలం పాట పాడుటకు ధారావత్తుగా రూ. 51,000/- డ్రాఫ్ట్/చలాన/నగదుగా చెల్లించి వేలములలో పాల్గొనాల్సి ఉంటుంది. 3. వెహికిల్స్ పార్కింగ్ చేయుటకు పార్కింగ్ టెండర్ ఆన్లైన్ టెండర్ వేయుటకు చివరి తేదీ. 21 అనే విషయం గమనించాలని కమిషనర్ తెలియజేశారు.

## వైభవంగా ఛత్రపతి శివాజీ శోభయాత్ర

బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 20 (మేజర్‌న్యూస్): దుద్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో బుధ వారం రాత్రి ఛత్రపతి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలెపల్లి గ్రామంలో ప్రత్యేక వాహనంపై ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఉంచి పురవీధుల మీదుగా శోభయాత్ర నిర్వహించారు. జైభవానీ, జై శివాజీ అంటూ యువకులు నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాలు, హిందు వాహినిఇ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.


పోలెపల్లిలో ఛత్రపతి శివాజీ శోభయాత్ర

## ఉడికించిన చికెన్ తినడం వలన ఎలాంటి నష్టం లేదు...

- ప్రజలు నిర్భయంగా చికెన్ తోనోచ్చు
- వికారాబాద్ పశు సంవర్థక, పశు వైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ పూర్ణచంద్రరావు



వికారాబాద్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 20)ఃఉడికించిన చికెన్ తినడం వలన ఎలాంటి నష్టం లేదని వికారాబాద్ పశు సంవర్థక, పశు వైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ పూర్ణచంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చికెన్ ను 70 డిగ్రీల వద్ద ఉడికిస్తే చికెన్‌లో ఉన్న వైరస్ చనిపోతుందన్నారు. వైరస్ చనిపోవడంతో చికెన్ తినడం వలన ఎలాంటి ముప్పు లేదన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇదే విషయాన్ని స్పష్టం చేసిందని గుర్తు చేశారు. వికారాబాద్ కు ముఖ్యంగా హైద్రాబాద్ నగరం నుంచి కోళ్లు సరఫరా అవుతాయని చెప్పారు. హైద్రాబాద్ నగరంలోని కోళ్లకు ఎలాంటి వ్యాధులు రాలేవన్నారు. కావున వికారాబాద్ ప్రాంత ప్రజలు నిర్భయంగా చికెన్, కోడి గుడ్లను తినవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## టిఆర్‌జి హాస్పిటల్‌ను ప్రారంభించిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి




రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )అత్యాధునిక వైద్య సదుపాయాలతో దుర్గానగర్ లో అందుబాటులోకి తీసుకువచ్చిన టి ఆర్ జి హాస్పిటల్ ను రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడుకున్న మెరుగైన వైద్య సేవలందించాలన్న సదుద్దేశంతో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. అందరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కృషి చేయాలని సూచించారు. హాస్పిటల్‌లో రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన చికిత్సలను అందించడానికి వైద్యంలో తాజా సాంకేతిక పురోగతులను ఉపయోగించుకునే అత్యుత్తమ నిపుణులు కలిగి ఉన్నారని మేనేజింగ్ డైరెక్టర్ కదిచర్ల భీమ్ రెడ్డి పేర్కొన్నారు. అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది, టెక్నీషియన్లతో 24 గంటలు వైద్యం అందించే విధంగా 50పడకల ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకు వస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దె సారీష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నోముల రాము యాదవ్, అక్కేమ్ రఘు యాదవ్, వెంకటేష్ కురుమ గుమ్మడి కుమార్ మైసిరెడ్డి, భాస్కర్ నేత అరుణ్ ముదిరాజ్ సురేష్ ముదిరాజ్ గుమ్మడి కుమార్ రాజేష్ యాదవ్ ఎం రాజు అశోక్ సోమా సందీప్ మల్లేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకతీతంగా దర్గా ఉర్సు ఉత్సవాలు

● పహాడీ షరీఫ్ దర్గా ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): అతి ప్రాచీరమైన పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గా ఉత్సవాలలో హిందూ, ముస్లింలు కలిసి కుల మతాలకతీతంగా ప్రార్ధనలు నిర్వహిస్తారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.మహేశ్వరం నియోజకవర్గం లోని జల్ పల్లి మున్సిపాలిటీ, పహాడీ షరీఫ్, బాబా షర్ఫుద్దీన్ 759వ ఉర్సు ఉత్సవాలలో పాల్గొని ఎమ్మెల్యే బాబా షర్బుద్దీన్ కు పూలు, చాద్దర్ సమర్పించారు.ముస్లిం మత పెద్దలు బాబా షర్ఫుద్దీన్ దర్గా సన్నిధిలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పట్ల ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అందరికీ బాబా షర్ఫుద్దీన్ ఉర్సు శుభాకాంక్షలు తెలియజేశారు. కులమతాలకు అతీతంగా అందరూ కూడా బాబాను దర్శిస్తారని,కోరిన కోరికలు నెరవేరుస్తారని, ప్రజలకు అపారమైన నమ్మకం బాబాపై ఉందన్నారు.అదేవిధంగా దర్గా సమీపంలో నివసిస్తున్న ప్రాంత ప్రజలని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు.ప్రజలకు ఎలాంటి అవస్థలు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, గుట్ట ప్రాంతంలో ప్రజలకు కావలసిన సదుపాయాలను అడిగిమరీ తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జలపల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్, మాజీ కౌన్సిలర్లు, నాగేష్ ముదిరాజ్, సాంబశివ, నాయకులు,ముస్లిం మైనార్టీ సోదరులు, దర్గా మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

తహశీల్దార్ ఆజం అలీ




వ్యాపార సముదాయంలో విచారణ జరుపుతున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ నివేదిత

షాద్‌నగర్ , మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20):
తహ శీల్దార్ కార్యాలయాల ముందు వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకుని ప్రజలకు అవసరమయ్యే దరఖాస్తు ఫారాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ గురువారం సూర్య దిన పత్రికలో 'అక్కడ దరఖాస్తులు చాలా కాస్ట్‌లీ గురూ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ విషమమై కేశంపేట తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నివేదిత సంబందిత వ్యాపార సముదాయాలను సందర్శించి వివరాలు సేకరించారు. అనంతరం కేశంపేట తహశీల్దార్ ఆయా వ్యాపార సంస్థల నిర్వాహకులను పిలిపించి ఇష్టం వచ్చినట్లుగా అధిక దరలకు అప్లికేషన్‌లు అమ్మాలని మీకు చెప్పింది ఎవరని ప్రశ్నించారు. ప్రజల అవసరాలు అవకాశంగా తీసుకుని ఇలాంటి పనులు చేయకూడదని మరోమారు ఇలాంటి విషయాలు పునరావృత్తం అయితే వ్యాపార సముదాయాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మణికొండలో నాణ్యత లేని మధ్యం అమ్మకం..

● రెట్లు పెంచారు కాని నాణ్యత మరిచారు....






మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20): రేవంత్ సర్కార్ మద్యం రేట్లు పెంచారు కాని మద్యం నాణ్యతను త గ్గించి మందుబాబుల ఆరోగ్యాలతో చలగాటం ఆడుతున్నారు. మణికొండ మున్సిపల్‌లోని ఎస్ ఎస్ ఎస్ వైన్స్‌లో కింగ్ ఫిషన్ బీరు తీరుకొగా బీరు మొత్తం పాడైపోయి, చెత్తా చెదారంతో దుర్గంద వాసనతో నిండిపోయి ఉందని అన్నారు. నాణ్యత లేని మద్యం అమ్మడంతో పలువురు స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కో బీరుపై 30రూపాయలు పెంచి ప్రజల సోమ్మును దొచుకుంటున్న రేవంత్ సర్కార్ మరి నాణ్యతను ఎలా మరిచిందని ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు లంచాలకు అలవాటు పడి కనీసం ఎలాంటి బ్రాండ్‌లు సప్లై చేస్తున్నారో కూడా తెలుసుకోలేనంత నిద్రావస్థలో ఉన్నారని అన్నారు. మనికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ శివాలయం పక్కనే బెల్టుషాపులు నిర్వహించడం పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 24గంటలు మద్యం సరఫరా చే స్తూ ప్రజల సోమ్మె పరమావధిగా దొచుకుంటుంది ప్రభుత్వం అని తీరు మార్చుకొవాలని స్థాణికులు కొరుతున్నారు.




# సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

● నేడు పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి ● బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన మల్టీజోన్-2 ఐజీపీ వీ.సత్యనారాయణ

కొడంగల్, ఫిబ్రవరి 20 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం పోలేపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. సీఎం పర్యటనకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానుండటంతో గురువారం మల్టీజోన్-2 ఐజీపీ వీ.సత్య నారాయణ పోలెపల్లిలో పర్యటించి జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి, పోలీసు అధికారులతో కలిసి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఐజీపీ తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టీవీ.హనుమంత్‌రావు, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిస్తున్న మల్టీజోన్-2 ఐజీపీ వీ.సత్యనారాయణ

# డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌కు నివాళులు



డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ నాయకులు

కొడంగల్, ఫిబ్రవరి 20 (మేజర్‌న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌కు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ నాయకులు నివాళులు అర్పించారు. గురువారం కొడంగల్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివచౌహాన్, ప్రధాన కార్యదర్శి. తాజా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, చందర్‌నాయక్, రాజునాయక్, సామ్యనాయక్, రతన్‌నాయక్, రమేశ్‌నాయక్, రాజునాయక్, చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధన్నారంలో గడ్డ మైసమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్...

● సిసి రోడ్డు పనులు ప్రారంభించిన స్పీకర్



మైసమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ ప్రసాద్ కుమార్.

వికారాబాద్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 20):వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ధన్నారంలో గడ్డ మైసమ్మ ఆలయం వరకు 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతన సిసి రోడ్డును గురువారం రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించి అనంతరం గడ్డ మైసమ్మ జాతర ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కరుణాకటాక్షాలు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ వెంకట్ రాంరెడ్డి, డి.ఆనంద్, ఎం.అమర్, శ్రీకాంత్,జంగయ్య, నాయకులు ఉన్నారు.

# పోలెపల్లిలో జాతర ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

● నేడు పోలెపల్లి ఎల్లమ్మను దర్శించుకోనున్న సీఎం రేవంత్‌రెడ్డి



బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 20 (మేజర్‌న్యూస్): భక్తుల ఇలవేల్పుగా అంగరంగ వైభవంగా కొనసాగే పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ గురువారం పరిశీలించారు. ఉత్సవాల్లో భక్తులకు తాగునీరు, స్నానాల గదులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కంట్రోల్ రూమ్, పార్కింగ్, వైద్య సదుపాయం తదితర వాటిని పరిశీలించారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం సిడె కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం హాజరు కానుండటంతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, చైర్మన్ జయరాములు, డీపీవో జయసుధ, విద్యుత్ శాఖ ఎస్ఇ లీలావతి, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తండేల్ నియామకంలో తడబడుతున్న చింతల ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్ బిజెపికి కంచుకోట. ప్రస్తుత కార్పొరేటర్ పీఠాన్ని ప్రజల తీర్పు ప్రకారం బిజెపియే గెలిచింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బిజెపి అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి నియోజకవర్గంలోనే అత్యధిక ఓట్లు వచ్చిన డివిజన్ కూడా ఇదే. సీనియర్ నాయకులకు కొదవలేదు. పార్టీ పిలుపు ఇచ్చే ఏ కార్యక్రమానికైనా తండోపతండాలుగా తరలి వెళ్ళేది ఈ డివిజన్ నుంచే. రేపటి జిహెచ్ఎంసి ఎన్నికల్లో సైతం, దాదాపుగా విజయ డంకా మోగించే సత్తా ఉన్న డివిజన్ కూడా ఇదే. కానీ డివిజన్ ను నడిపించే తండేల్ (నాయకుడు/ అధ్యక్షుడు) నియామకంలో తడబాటు మాత్రం తప్పడం లేదు. పార్టీలో సీనియర్ నాయకుడు, డివిజన్ పట్ల సమగ్ర అవగాహన ఉన్న మాజీ ఎమ్మెల్యే చింతల డివిజన్ అధ్యక్షుడి నియామకంలో కన్ఫ్యూజన్ కు గురవుతున్నట్లుగా కేడర్ గుసగుసలాడుకుంటున్నారు. డివిజన్ ఏర్పడినప్పటి నుంచి బీసీలు ఎక్కువ మార్లు అధ్యక్షుడిగా చేశారు. ఓసి వర్గాలవారు ఈ పదవి వైపు ఎప్పుడు కన్నెత్తి కూడా చూడలేదు. గత రెండుసార్లు వరుసగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని అధ్యక్షుడుగా నియమించారు. 45 ఏళ్ల దాటిన వారిని సైతం గతంలో, చింతల తన మనిషి అనుకుంటే, ఏ చింత లేకుండా ఏకగ్రీవంగా నియమించాడు. కానీ ఇప్పుడు వరస మారింది... ప్రస్తుతం ముగ్గురు సీనియర్ ఎస్సీ నేతలు అధ్యక్ష పదవికి పోటీలో నిలిచారు. వీరు అధ్యక్ష పదవి కోసం దళితుల ధైర్యమైన మందకృష్ణ మాదిగ తో చింతలకు ఫోన్ చేయించినట్లు సమాచారం. దీంతో ఎస్సీలలో ఈ పదవి కోసం పోటీ తీవ్రంగా పెరగడంతో, ఎటు తేల్చుకోలేక చింతల దీర్ఘ చింతనలో పడ్డట్టు సమాచారం. దళిత వర్గ నేతలు ఈ సారికి అధ్యక్ష పదవి తమకే ఇవ్వాలని, గట్టిగా పట్టుపడుతున్నట్టు సమాచారం. దీంతో దళిత వర్గానికి అధ్యక్ష పీఠం ఇవ్వలేకనో .. లేక పార్టీలో ఉన్న ప్రస్తుతం నేతలను నమ్మలేకనో.. ఆలస్యం జరుగుతున్నట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఉన్న ఆరు డివిజన్ల లో, ఐదు డివిజన్ల అధ్యక్షులను నియమించి దాదాపు రెండు నెలలు గడిచింది. కానీ హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడి నియామకం, చింతల విచిత్ర వైఖరితో త్రిశంకు స్వర్గంలో పడినట్లుగా తెలుస్తుంది. పైగా ఈ డివిజన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఉంది. అంతేకాకుండా పార్టీ సిటీ ఆఫీసుకు కూతవేటు దూరంలో, అత్యంత ప్రాముఖ్యమైన డివిజన్ గా అధినాయకత్వానికి అందుబాటులో ఉన్నది. ఈ మధ్యనే సెంట్రల్ జిల్లా అధ్యక్షుడి నియామకాన్ని సైతం సింపుల్ గా పూర్తి చేశారు. అయినా డివిజన్ అధ్యక్షుడి నియామకంలో అలసత్వం టన్నులకొద్దీ తప్పడం లేదు. మరోపక్క డివిజన్లో సరైన బిజెపి నేత లేకపోవడంతో వర్గాలుగా చీలిన నేతలు, అధ్యక్షుడి నియామకంలో రాజకీయాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. తాము చెప్పిన వారికే ఇవ్వాలని, చింతల చెవిలో జోరీగల్లా ప్రతిరోజు మోత పెడుతున్నట్లు సమాచారం. అధ్యక్ష పదవికి అర్హత లేని వయస్సు మీరిన నాయకులు, డివిజన్లో ఎక్కువగా ఉండడంతో.. తమ అనుచరున్ని నియమించుకుంటే, తెరవెనక ఉండి ,తాము డివిజన్ ను నడపొచ్చు అనే దురాలోచన చేస్తున్నట్లుగా సొంత పార్టీ కార్యకర్తలే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి ఎన్నికలకు ఏడాది గడువు మాత్రమే ఉండడంతో, అధికార పార్టీని ఢీకొని, మళ్లీ డివిజన్లో కమల జెండా ఎగరాలంటే ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతను, పక్క చూపులు చూడని నేతను అధ్యక్షుడుగా నియమిస్తే చింతల పరువు దద్దరిల్లేలా నిలబడుతుందని కార్యకర్తలు ఆశిస్తున్నారు. అలా కాకుండా రబ్బర్ స్టాంపు, ఎన్నికల సమయంలో పక్క పార్టీకి దాసోహం అయ్యే నాయకులను నియమిస్తే చింతలకు బంగపాటు తప్పదని సొంత పార్టీ నేతలే ఇతర పార్టీ నేతలతో అంటున్నట్లుగా వినిపిస్తుంది. కనుక డివిజన్ ను నడిపించే పార్టీ అధ్యక్షుడు (తండేల్)ని చింతల త్వరగా నియమించి, చక్కర్లు కొడుతున్న అపోహలకు చెక్కు పెట్టాలని బిజెపి క్యాడర్ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

# హైదరాబాద్‌లో తొలిసారిగా ఆక్సిజన్ థెరపీ ఛాంబర్

▶▶ వయసును అధిగమించేందుకు రాస్ మెడికల్ ఫిట్ నెస్ సెంటర్ సరికొత్త విప్లవం ▶▶ నగరవాసుల కోసం అందుబాటులో హెచ్‌బీఓటీ ఛాంబర్ ఏర్పాటు ▶▶ ఇప్పటికే 20 మందికి విజయవంతంగా చికిత్సలు




హైదరాబాద్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని వైద్య చికిత్సలలో ఇదో సరికొత్త విప్లవం. నగరంలో ఇన్నాళ్లుగా అందుబాటులో లేని హైపర్‌బేరిక్ ఆక్సిజన్ థెరపీ (హెచ్‌బీఓటీ) సాయంతో 20 మందికి రాస్ మెడికల్ ఫిట్‌నెస్ సెంటర్ విజయవంతంగా చికిత్స అందించింది.

హెచ్‌బీఓటీ అనేది ఒక నాన్ ఇన్వేజివ్ థెరపీ. ఇందులో ఆరోగ్యం కావాలనుకునేవారు ప్రెషరైజ్డ్ ఛాంబర్‌లో 100% స్వచ్ఛమైన ఆక్సిజన్ పీల్చుకుంటారు. దీనివల్ల శరీరం ఆక్సిజన్‌ను మరింత మెరుగ్గా స్వీకరిస్తుంది. ఈ ప్రక్రియ సెల్యులార్ మరమ్మతును వేగవంతం చేస్తుంది, యాంటీ ఏజింగ్ ప్రయోజనాలను ప్రోత్సహిస్తుంది. నాడీ, జీవక్రియ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది, మంటలను తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇలా మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ చికిత్సను ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా వైద్య నిపుణులు, అథ్లెట్లు, వెల్‌నెస్ ఔత్సాహికులు విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇప్పుడు హైదరాబాద్ నగరంలో కూడా దాని ప్రయోజనాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయి.

సయ్యద్ ఖలీల్, ఫిజికల్ థెరపిస్ట్: "మేము హైదరాబాద్‌లో మొట్టమొదటి హెచ్‌బిఒటి (హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ) ఛాంబర్‌ను పరిచయం చేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఇది 'మేక్ ఇన్ ఇండియా' ఉత్పత్తి గా, ఆరోగ్య పునరుద్ధరణ మరియు యాంటీ-ఏజింగ్ పరిష్కారాలను విప్లవాత్మకంగా మార్చుతోంది. ఈ అత్యాధునిక చికిత్స ఆక్సిజన్ శోషణను పెంచి, మానవ శరీరపు స్వాభావిక నయం చేసే శక్తిని వేగవంతం చేస్తుంది మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడి పెంచిన ఛాంబర్‌లో 100% శుద్ధ ఆక్సిజన్ శ్వాసించడం ద్వారా కణాల పునరుద్ధరణ మెరుగుపడి, వాపు తగ్గి, రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నాడీ సంబంధిత ఆరోగ్యం, మెటాబాలిక్ ఆరోగ్యం, మరియు జీవనశైలి పునరుద్ధరణ వంటి అనేక ప్రయోజనాలతో, హెచ్‌బిఒటి ఆధునిక ఆరోగ్య సంరక్షణలో గేమ్-చేంజర్‌గా మారింది."




రుజువైన ప్రయోజనాలు-యాంటీ ఏజింగ్, రికవరీ విషయంలో సమూల మార్పులు రాస్ మెడికల్ ఫిట్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించినప్పటి నుంచి రోగులు వేగంగా కోలుకోవడానికి, ఆరోగ్యం మెరుగుపడడానికి సేవలు అందిస్తోంది. ఇప్పటివరకు పలు విభాగాల్లో అసాధారణ ఫలితాలు సాధించింది. వాటిలో ప్రధానమైనది యాంటీ ఏజింగ్, చర్మ పునరుజ్జీవనం.

వయసుతో వచ్చే సమస్యలకు సరైన పరిష్కారం

హెచ్‌బీఓటీ చికిత్స వల్ల చర్మం మీద అసాధారణ ప్రభావాలు కనిపిస్తాయని ఇప్పటికే శాస్త్రీయంగా రుజువైంది. బయటి వాతావరణంలో మనం గాలి పీల్చుకునేటప్పుడు అందులో 20 శాతం మాత్రమే ఆక్సిజన్ ఉంటుంది. దాన్ని మనం పీల్చుకుని, మళ్లీ 15% బయటకు వదిలేస్తాం. అంటే, 5 శాతం ఆక్సిజన్ మాత్రమే మన శరీరంలోకి వెళ్తుంది. కానీ, అదే హెచ్‌బీఓటీ ఛాంబర్‌లో అయితే మొత్తం నూరుశాతం ఆక్సిజన్ మాత్రమే ఉంటుంది. దాన్ని మన శరీరం పూర్తిగా పీల్చుకోవడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి ప్రేరేపితం అవుతుంది. చర్మం స్థితిస్థాపకత మెరుగుపడుతుంది. దానివల్ల శరీరం మీద ఉండే గీతలు తగ్గిపోతాయి. మన కణజాలం కూడా చాలా ఆరోగ్యంగా తయారవుతుంది. ఎముకలు, కండరాలకు వయసుతో పాటే వాటిల్లే నష్టాన్ని కూడా ఇది తగ్గిస్తుంది. దీనివల్ల గుండె కండరాలు, ఊపిరితిత్తుల పనితీరు చాలా మెరుగుపడుతుంది. గతంలో మధుమేహ బాధితులకు ఏవైనా గాయాలు అయినప్పుడు, లేదా శస్త్రచికిత్సలు చేసినప్పుడు వారి చర్మం త్వరగా కోలుకునేందుకు వీలుగా ఇలాంటి చికిత్సలు సూచించేవారు. కానీ, ఇప్పుడు సంపూర్ణ ఆరోగ్యవంతులకు కూడా ఈ చికిత్స వల్ల చర్మంతో పాటు శరీరంలోని కణాలన్నింటికీ కూడా ఎనలేని ప్రయోజనం చేకూరుతుంది.

## గ్రామాభివృద్ధి నిరంతరం కృషి చేస్తా

**–మాజీ సర్పంచ్ జూలూరి శశికళపాండుగౌడ్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 20)ః గ్రామాభివృద్ధి నిరంతరం కృషి చేస్తానని కుమ్మెర గ్రామ మాజీ సర్పంచ్ జూలూరి శశికళపాండుగౌడ్ అన్నారు. మండలంలోని కుమ్మెర గ్రామంలో రూ.15లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను గురువారం గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటానని, గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా గుర్తించి పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య కృషితో గ్రామాభివృద్ధికి నిధులు తీసుకొస్తానని, అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తిస్థాయిలో నిర్మిస్తామన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందన్నారు. ఈకార్యక్రమంలో కుమ్మెర గ్రామం మాజీ ఉపసర్పంచ్ కావలి శంకర్‌యాదవ్, గ్రామపంచాయతీ సెక్రటరీ కరుణాకర్, వీరేశం, గ్రామ యువకులు, పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి చొరవ

**– మున్సిపాలిటి ప్రత్యేక అధికారి సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 20) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి సోలిపేట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో పార్కులు, జంక్షన్లు, రోడ్డు అభివృద్ధి పనులను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు తెలియజేయాలని, ఈ మేరకు తక్షణ పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణమోహన్ రెడ్డి, డీఈఈ కే.నరేష్ కుమార్, ఏఈ శ్రీనివాస్, మేనేజర్ నాగేంద్ర బాబు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నిరుద్యోగ జానపద కళాకారులను ఆదుకోవాలి

**★తెలంగాణ ఉద్యమ కళాకారుడు మంద ప్రభాకర్**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 20): తెలంగాణ నిరుద్యోగ కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కళాకారుడు మంద ప్రభాకర్ అన్నారు.గురువారం పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. తగ ప్రభుత్వంలో సాంస్కృతిక సారథితో ఉద్యోగం వస్తుందని ఆశపడితే మా ఆశలు నిరాశలు మారాయని 10 ఒడ్లు ఉపాధిలేక, జీవతంపై విరక్తి చెంది ఉన్నామని దయుంచి సీఎం రేవంత్‌రెడ్డి నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని ఆయన కోరారు.

## ధర్మ రక్షణకు పోరాడిన వీరుడు చత్రపతి శివాజీ

**★శ్రీరామ కాలనీలో శివాజీ జయంతి వేడుకలు**



20–జల్ పల్లి-

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 20):ధర్మ రక్షణకు పోరాడిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని శ్రీ సాయి దత్త యూత్ సభ్యులు కోరారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ 20వ వార్డులో శ్రీ సాయి దత్త యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అనంతరం జై భవాని, జై శివాజీ అనే నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి దత్త యూత్ సభ్యులు బోడ హరికృష్ణ, శ్రీకాంత్, మురళి, చింటూ, ప్రభాకర్, మేఘన్ తదితరులు పాల్గొన్నారు.